## అంబర్‌పేటలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్**



అనంతరాంనగర్‌లో కాలేరు వెంకటేశ్‌కు హారతి పడుతున్న ఓ మహిళ

అంబర్‌పేట, నవంబర్ 17: అంబర్‌పేట నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. నియోజకవర్గంలోని అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట, కాచిగూడ డివిజన్లలోని పలు ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాలేరు తన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో మహిళలు మంగళ హారతులు, పూలతో స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో మహిళలకు సంతోషకరమైన విషయాన్ని కలిగించే సౌభాగ్యలక్ష్మి పథకాన్ని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలను ఆధునీకరించడం జరిగిందని చెప్పారు. మరోసారి ఆశీర్వదిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేసి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా నిలుపుతానన్నారు.



మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న చౌదరిగూడ యాదవ సంఘం, కాంగ్రెస్ పార్టీ నాయకులు

# కాంగ్రెస్ దుకాణం బంద్ అవ్వడం ఖాయం

**మంత్రి చామకూర మల్లారెడ్డి**

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 17 : కాంగ్రెస్ పార్టీ ఖేల్ ఖతం దుకాణం బంద్ తప్పదని రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిధి చౌదరిగూడ పంచాయతీకి చెందిన పలువురు యాదవ సంఘం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 150 మందికి పైగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. యాదవ సంఘం ఉపాధ్యక్షుడు ముద్దం భాస్కర్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంత రంగయ్య, యాదగిరి, కృష్ణ, జంగయ్య, నరసింహా, అయిలయ్య, కొత్త బాబు, బంగారి, రాజు, కృష్ణ, విద్యాసాగర్, రమేశ్, మల్లేశ్, శ్రీశైలం, వెంకటేశం, మహేశ్, ఆంజనేయులు తదితరులు పార్టీలో చేరారు. వీరికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ జోరు కొనసాగుతుందని, అభివృద్ధి తెలియని కాంగ్రెస్‌కు బుద్ది చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, మాజీ సర్పంచ్ బైరు రమాదేవి, ఉప సర్పంచ్ మహేందర్ రెడ్డి, గ్రామశాఖ బీఆర్ఎస్ అధ్యక్షుడు లింగం యాదవ్, మేడ్చల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ భాను గౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చా.. అభివృద్ధిని చూసి ఓటేయండి

**ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్**

బండ్లగూడ, నవంబర్ 17 : రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చామని, ఈ ఎన్నికల్లో కూడా కారు గుర్తుకు ఓటు వేసి తమను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపుతామని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్‌తో కలిసి కిస్మత్‌పూర్ గ్రామంలో ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ బండ్లగూడ జాగీర్ పరిధిలోని సాయిరాంనగర్, యాదవ మిత్రకాలనీ, గాయత్రినగర్, మాన్సాన్‌పల్లి కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. డప్పు చప్పుళ్లు, బ్యాండ్ మేళాలతో జరిగిన ర్యాలీతో బస్తీలన్నీ గులాబీమయంగా మారాయి.



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అన్ని బస్తీల్లో రోడ్లు, డ్రైనేజీ పనులను చేపట్టామన్నారు. ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు నిఖిల సంగారెడ్డి, అస్లాం బిన్ అబ్దుల్లా, సాగర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, సంతోషి రాజిరెడ్డి, తలారి చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి

**కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**




మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, నవంబర్ 17 : మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జమామసీద్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను మైనార్టీలు శాలువాతో సత్కరించి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో మైనార్టీలు కారు గుర్తుకు ఓటు వేసి మద్దతు తెలపాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే మైనార్టీలకు మేలు జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్, ఎండీ నసీర్, సలావుద్దీన్, ఇమ్రాన్, జహీర్, మైనార్టీలతో పాటు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు పూర్తి రక్షణ: బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి



అల్వాల్ డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తూ స్థానికులతో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 17 : మైనార్టీల అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ ద్వారా భరోసా ఇస్తున్నామని అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్, నేరేడ్‌మెట్, మల్కాజిగిరి, మౌలాలి డివిజన్‌లలో ఆయన పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మైనార్టీలకు పూర్తి రక్షణ ఉంటుందన్నారు. ఆర్థికంగా ఎదగడానికి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల చదువుల కోసం రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశామన్నారు. విదేశాల్లో చదువుకోవడానికి రూ.20లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. ఆడ బిడ్డ పెండ్లికి షాదీముబారక్ పథకం ద్వారా రూ.1,00,116 ఇస్తున్నామని, ఎన్నికల తర్వాత రూ.2,00,116 ఆర్థిక సాయం చేస్తామన్నారు. మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో షాదీఖాన(కమ్యూనిటీ హాల్), కబరస్తాన్(శ్మాశనవాటిక)లు ఏర్పాటు చేస్తామన్నారు. మంత్రి కేసీఆర్ చొరవతో మౌలాలి కమాన్ విస్తరణ పనులు పూర్తి చేయడం వల్ల ఆర్టీసీ బస్‌లతో పాటు వాహనాల రాకపోకలు జరుగుతున్నాయన్నారు. దుండిగల్‌లోని అరుంధతి దవాఖానలో ఉచితంగా గుండె ఆపరేషన్‌లతోపాటు చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేటు దవాఖానకు వెళ్లి అప్పుల పాలు కావవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, అనిల్‌కిశోర్, నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి, పరమేశ్, నిర్మలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాం.. మరోసారి ఆశీర్వదించండి..

- **మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డిని కలిసి ఓటు అభ్యర్థిస్తున్న ముఠా గోపాల్**
- **దోమలగూడలో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం**

కవాడిగూడ, నవంబర్ 17 : కోట్లాది రూపాయులు ఖర్చు చేసి ముషీరాబాద్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లైతే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ముషీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కవాడిగూడ డివిజన్ దోమలగూడలోని రోజ్ కాలనీ, అంబేద్కర్‌నగర్, వాల్మీకినగర్ కాలనీ, ఉందాబాగ్, జ్యోతీనగర్, దేవీప్రసాద్ బాగ్, తాళ్లబస్తీ, బండానగర్, మైసమ్మబండ, సంతోష్ టెంట్‌హౌజ్ లైన్, పూల్‌బాగ్, సాయివాణి దవాఖాన బ్యాక్‌సైడ్, గంగానగర్ బస్తీల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ కవాడిగూడ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వల్లాల శ్యామ్ యాదవ్, ఎన్‌డీ సాయికృష్ణలతో కలిసి ఇంటింటి పాదయాత్ర నిర్వహించి ఓటర్లను కలిసి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను వివరించి మీ



దోమలగూడలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్

అమూల్యమైన ఓట్లను కారు గుర్తుకు వేయాలని కోరారు. ముందుగా లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం దోమలగౌడలోని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డిని తమ ఓటును కారు గుర్తుకు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.. యావత్తు అభివృద్ధిలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉన్నదని, సీఎం కేసీఆర్ అభివృద్ధికి పీట వేస్తున్నారని, అందులో భాగంగానే ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జయసింహా, దోమలగూడ హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మన్ గొల్లగడ్డ రాజశేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు ఆర్. రాజేశ్, కల్వ గోపీ, బల్లెకారి రమేశ్, పానుగంటి ప్రభాకర్, మధు, దుర్గస్వామి, వల్లాల రవి, రాజు యాదవ్, కరికె కిరణ్ కుమార్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, గాదె వేణుగోపాల్, శ్రీకాంత్, శ్రీహరి, మాధవి, మంజుల, రూప తదితరులు పాల్గొన్నారు.